ఘనంగా బతుకమ్మ సంబురం



ఇల్లెందురూరల్: కొమరారంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బతుకమ్మ పండుగ. కొత్తగూడెం, ఇల్లెందు నియోజకవర్గాల్లో మహిళలు, యువతులు తొమ్మిది రోజులుగా బతుకమ్మలను రోజుకో తీరులో రంగురంగుల పూలతో అందంగా పేర్చి ఆయా పట్టణ, మండల, గ్రామ కూడళ్లలో బతుకమ్మ సంబురాలు నిర్వహిస్తున్నారు. చివరిరోజు ఆదివారం సద్దుల బతుకమ్మల వద్ద గౌరమ్మను ప్రతిష్ఠించి చింతపండు పులిహోర, కొబ్బరన్నం, పెరుగన్నం, నువ్వుల అన్నాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ... శ్రీరాముడు సీత ఉయ్యాలో.., ఒక్కేసి వెలగపండు గౌరమ్మ.., ఇద్దరక్క చెల్లెళ్ల ఉయ్యాలో.., ఒక్కేసి పువ్వేసి చందమామ.. అంటూ పాటలు పాడి, సమీపంలోని చెరువులు, కాలువల్లో నిమజ్జనం చేసి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా ముగించారు. – సాక్షి నెట్‌వర్క్



సుజాతనగర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద...





టేకులపల్లి: బతుకమ్మలతో మహిళలు, యువతులు, రామాలయం వద్ద బతుకమ్మ సంబురాలు



కోయగూడెంలో బతుకమ్మలతో మహిళలు





జూలూరుపాడు: పడమటనర్సాపురంలో మహిళలతో కలిసి బతుకమ్మతో వస్తున్న సర్పంచ్ కల్త్రం మోహన్‌రావు, బతుకమ్మలతో మహిళలు, యువతులు







సుజాతనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, బతుకమ్మలతో చిన్నారులు, ఇల్లెందురూరల్: బతుకమ్మను తెస్తున్న మహిళలు



పాల్వంచ: రామాలయం వద్ద...





ఇల్లెందురూరల్: బతుకమ్మల వద్ద మహిళలు, సూపర్‌బజార్(కొత్తగూడెం): రామవరంలో..







కొత్తగూడెంటౌన్: రామాటాకీస్ ఏరియా ఎన్‌ఎంసీసీ యూత్ ఆధ్వర్యంలో..., పాల్వంచ: కేటీపీఎస్ కాలనీలో.. ఇల్లెందు: పెద్ద బతుకమ్మతో మహిళలు

చర్చిలో ఎమ్మెల్యే ప్రార్థనలు

కొత్తగూడెంటౌన్: పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్‌లోని సెయింట్ ఆండ్రూస్ చర్చి (సీఎస్ఐ)లో శనివారం కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మాట్లాడుతూ... ఏసుక్రీస్తు దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఏసుక్రీస్తును కోరుకుట్లు చెప్పారు.

వనమా గెలుపు ఖాయం..

పాల్వంచ: వచ్చే ఎన్నికల్లో కొత్తగూడెం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గెలుపు ఖాయమని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని దంతెలబోర, గంగదేవిగుప్ప, ఎస్సీ కాలనీ, బంద్రుగొండ, సంగెం, నారాయణరావుపేట, నాగారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు. కొత్వాల మాట్లాడుతూ.. ఈనెల 25, 26 తేదీల్లో వనమా మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని చెప్పారు. కేసీఆర్ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఏఐవైఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

జూలూరుపాడు: 29, 30వ తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య 2వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా పిలుపునిచ్చారు. ఆదివారం జూలూరుపాడులో మహాసభల గోడ పత్రికలను నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.

పదోన్నతులు కల్పించాలి

ఇల్లెందు: సింగరేణిలో వివిధ డిపార్ట్‌మెంట్‌లలో, జీఎం కార్యాలయంలో యాక్టింగ్ క్లర్క్‌లుగా విధులు నిర్వహిస్తున్న జనరల్ మజ్దూర్‌లకు వారికి అర్హతను బట్టి పదోన్నతులు కల్పించాలని ఏఐటీయూసీ కోరింది. ఆదివారం ఇల్లెందులో యాక్టింగ్ క్లర్క్‌లు ఏఐటీయూసీ నేతలు కె.సారయ్య, నజీర్ అహ్మద్, దాసరి రాజారామ్‌లకు వినతిపత్రం అందజేశారు.

పునరాలోచించండి..

ఇల్లెందు: ఇల్లెందు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికేతరుడిని ప్రకటించారని, అధిష్టానం మరోమారు పునరాలోచన చేయాలని, స్థానికులకు తీవ్ర అన్యాయం చేశారంటూ ఇల్లెందుకు చెందిన ఆశావాహ అభ్యర్థి గుగులోత్ రాంచందర్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. పదేళ్లుగా బీజేపీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా పార్టీ పురోభివృద్ధికి కృషి చేస్తున్న నన్ను పక్కన పెట్టి స్థానికేతరుడైన డి.రవీంద్రనాయక్‌కు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. గడిచిన ఎన్నికల్లోనూ సీటు ఆశించగా ఆదివాసీ సామాజిక వర్గానికి కేటాయించి తనను విస్మరించారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అధిష్టానం పునరాలోచన చేయాలని, స్థానికుడైన తనకు టికెట్ కేటాయించాలని కోరారు.

ఆర్థిక సాయం

టేకులపల్లి: దాసుతండా పంచాయతీ సింగ్యా తండాకు చెందిన వాంకుడోత్ మంగ్యా శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు ఆదివారం సింగ్యా తండా, లచ్చా తండా ఉద్యోగుల సంఘం నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి సంఘం తరపున రూ.6500 ఆర్థిక సాయం అందజేశారు.

సీఎం సభను విజయవంతం చేద్దాం..

ఇల్లెందురూరల్: నవంబర్ 1న బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ మొట్లగూడెం గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ బహిరంగ సభను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ పిలుపునిచ్చారు. బొజ్జాయిగూడెం గ్రామపంచాయతీ సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ఆదివారం బీఆర్ఎస్ మండల శాఖ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఐదేళ్లలో కరోనా వంటి విపత్కర పరిస్థితిని అధిగమించి ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను అత్యధికంగా ఇల్లెందు మండలంలో అమలు చేసుకున్నామన్నారు. అన్నివర్గాలకు మేలు చేసిన కేసీఆర్‌ను మరోసారి సీఎంగా ఎన్నుకోవాలని, ఇందుకు ప్రతి కార్యకర్త బీఆర్ఎస్‌ను గెలిపించేలా ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, మెట్టెల కృష్ణ, జనగం కోటేశ్వరరావు, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు రాజకీయ మార్పు కోరుకుంటున్నారని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. ఆదివారం ఆయన మన కొత్తగూడెం -మన కామేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగో వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాట్లాడుతూ.. రెండుసార్లు బీఆర్ఎస్‌కు అవకాశమిచ్చి తప్పు చేసినట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు. ప్రజలకు అభివృద్ధి అంటే ఏంటో బీఎస్పీ చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గంధం మల్లికార్జున్‌రావు, సాయి, నిరంజన్ కుమార్, కోటి, అరవింద్ పాల్గొన్నారు.

అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు

చుంచుపల్లి: విద్యానగర్ పంచాయతీ పరిధిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న బహుళ అంతస్తులపై అధికారులు చర్యలకు ఉపక్రమించారు. కలెక్టర్, డీపీఓ ఆదేశాల మేరకు విద్యానగర్ పంచాయతీలోని పలు భవన నిర్మాణాల పనులను ఆదివారం అధికారుల బృందం అడ్డుకుంది. ఎంపీఓ సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇప్పటికే అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవన యజమానులకు నోటీసులు జారీ చేశామన్నారు. అయినా నిర్మాణాలు చేస్తుండటంతో స్వయంగా రంగంలోకి దిగి పనులు నిలిపివేసినట్లు తెలిపారు. ఎవరైనా పంచాయతీ ఆదేశాలు పట్టించుకోకుండా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

31 లోపు ఓటు హక్కు నమోదు చేసుకోండి

టేకులపల్లి: ఈనెల 31వ తేదీ వరకు 18 సంవత్సరాలు నిండిన అర్హులైన యువతీ, యువకులు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కొండపల్లి కృష్ణవేణి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో 18 సంవత్సరాలు నిండి ఓటు హక్కులేని వారు ఈనెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.